

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం..

**కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**మల్దకల్, మే 2 ప్రభాతవార్త :** మండలంలోని రైతువేదిక భవనంలో కళ్యాణలక్ష్మి/ షాదీముబారక్ చెక్కుల పంపణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. మండలంలోని వివిధ గ్రామాలకు గ్రామాలకు చెందిన 131 మంది ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి /షాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వలన మల్దకల్ మండలంలోని ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేకపోయారన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో మల్దకల్ మండలంలోని అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య పచ్చదనంతో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతూ గ్రామాలలో డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనం, హరితహారం, రైతు వేదికలు, వైకుంఠ ధామాలు ఏర్పాటు చేసి గ్రమాలను సుందరంగా వైభవంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి రాజారెడ్డి, జడ్పీటిసి ప్రభాకర్, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, వైస్ ఎంపిపి వీరన్న, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ యాకోబు, తహసిల్దార్, వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ సవారన్న, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సింగిల్ విండో డైరెక్టర్స్, కో ఆప్షన్ మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యారెడ్డి, తూం కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, ఆంజనేయులు, భాస్కర్, నరెందర్, చంద్రశేఖర్‌రెడ్డి, ఎల్లప్ప, జయరాం, నారాయణ,నరసింహులు,పరశురాముడు, మండల యూత్ అధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి జిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలి..

**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,మే 02 ప్రభాతవార్త:** చదువుతోపాటు క్రీడల్లో రాణించి జిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేసవి క్రీడల శిబిరంలో పాల్గొనే విద్యార్థులకు క్రీడా సామాగ్రిని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులు క్రీడల్లో రాణించాలని అన్నారు. ప్రభుత్వం క్రీడాకారుడలను వెలికి తీసేందుకుగాను వేసవిలో శిక్షణ శిబిరాలను నిర్వహించి చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా చర్యలు తీసుకున్నదని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి ఎస్.రెహమాన్, సుధీర్ రెడ్డి, పీఈటీ లు, కోచ్ లు అసోసియేషన్ ప్రెసిడెంట్ లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



క్రీడా సామాగ్రిని అందిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి, కలెక్టర్

## క్రీడాకారులకు సమ్మర్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే

**వేసవి సెలవులను క్రీడా నైపుణ్యం పెంపొందించుటకు ఉపయోగించాలి**

**గద్వాల ప్రతినిధి, మే 2 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, గద్వాల జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించబోయే వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి కోచ్ లకు కబడ్డి, వాలీబాల్, తైక్వాండో, అథ్లెటిక్స్ క్రికెట్ ఆటలకు సంబంధించిన క్రీడా సామాగ్రిని అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్ద పీట వేయడం జరిగిందని, ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులలో నైపుణ్యం పెంచుటకు సమ్మర్ క్యాంపులను నిర్వహిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లకు అతుక్కుపోకుండా క్రీడలపై దృష్టి సారించాలని కోరారు.క్రీడలతో ఆనందం,ఆరోగ్యం రెండు లభిస్తాయని తెలిపారు.రాష్ట్రప్రభుత్వం ప్రతిగ్రామంలో క్రీడాకారులకు అన్నిరకాలకు సంబంధించిన క్రీడలకు ప్రాంగణాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి యువకుడు విద్యతోపాటు క్రీడా రంగాల్లో కూడా నైపుణ్యత కలిగి ఉండాలన్నారు. క్రికెట్, కబడ్డిలో గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో క్రికెట్ ఆడడం జరిగిం దన్నారు. కార్యక్రమంలో రమేష్‌బాబు (డివైఎస్ఓ),జితెందర్‌రెడ్డి పిడి (ఇండోర్ స్టేడియం ఇంఛార్జి), కృష్ణయ్య పిఇటి, భరత్‌కుమార్ పిడి,నగేష్ పిఇటి, కబడ్డి నరసింహ, చందు (ఎన్ఐఎస్‌యు) కబడ్డి కోచ్ టి.రవి,రఘు, పిఇటి శ్రీను (క్రికెట్ కోచ్ రజినికాంత్, పిఇటి తిరుపతి, కబడ్డి సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడాకారులతో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులో బాధితులకు ఇవ్వాల్సిన పరిహారం విషయంలో జాప్యం లేకుండా చూడాలి..

**విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి ఛైర్మన్, జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష**

**నారాయణపేట ప్రతినిధి, మే 2 ప్రభాతవార్త :** మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లుతో కలిసి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో 2019నుండి ఇప్పటి వరకు ఎస్సీ, ఎస్టీలపై జరిగిన అత్యాచారాలు, అఘాయిత్యాలు కేసు నమోదు,నష్టపరిహారంపై రెవెన్యూ,పోలీస్, ఎస్సీ కార్పోరేషన్, ఫారెస్టు తదితర శాఖల ద్వారా చేపట్టిన చర్యలపై చర్చించారు. 2019 నుండి ఇప్పటివరకు జరిగిన 2 హత్య కేసులు, 15 అత్యాచారం కేసులపై ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు కేసుల వారిగా చర్చించారు. వీటికి తోడు 2019 నుండి 2022 (నేటి వరకు) నమోదైన వివిధ రకాలైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు మొత్తం 132 కేసులకు ఎఫ్ఐఆర్ స్టేజీలో మొదటి రెండవ స్టేజీలో నష్టపరిహారంగా రూ. 89, 95,000లు ఇవ్వడం జరిగిందన్నారు. చార్జిషీట్ వేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ కేసులపై ప్రజలలో అవగాహన కల్పించాలని వారి పిల్లలకు అందాల్సిన సాల్కర్‌షిప్‌లపై కూడా అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి అవకాశాలను పొందేవిధంగా వారికి తగిన నైపుణ్య శిక్షణ రుణసౌకర్యం కల్పించాలన్నారు. అనంతరం గత విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సమావేశంలో లేవనెత్తిన అంశాలు తీసుకున్న చర్యలపై సమీక్షించారు ప్రతినెలా సివిల్ రైట్స్ డే నిర్వహించాలని అంటరానితనం పారద్రోలడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి మండల తహసిల్దార్‌లు నెలలో ఒకరోజు సివిల్ రైట్స్ డే నిర్వహించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కలెక్టరేట్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.తల్లిదండ్రులు లేని పిల్లలు ఉంటే వారిని గుర్తించి తన దృష్టికి తీసుకుని వస్తే వారిని ఉచితంగా గురుకులాలలో చేర్పించే బాధ్యత తమదే అన్నారు. విద్యార్థులకు పాఠశాల పున: ప్రారంభంలో క్యాస్ట్ సర్టిఫికెట్‌కై ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. సమావేశంలో జిల్లా అధికారులు కన్యాకుమారి, జాన్ సుధాకర్, హరనాథ్‌రెడ్డి, యాదగిరి, లియాఖత్ అలీ, డిఎస్పీ సత్యనారాయణ, ఆర్డీఓ రామచందర్, ప్రమీల, మున్సిపల్ కమిషనర్ సునిత, సభ్యులు కిష్టనాయక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పాల్గొన్న అధికారులు

## భూ సేకరణ ఇతర అభివృద్ధి పనులు సత్వరం పూర్తి చేయాలి..

**వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి,మే 02 ప్రభాతవార్త:** భూ సేకరణ ఇతర అభివృద్ధి పనులు సత్వరం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం ఐడీఓసీ లో భూ సేకరణ పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు భూసేకరణ పనులు పూర్తి చేయాలని అన్నారు. అలాగే పాన్‌గల్,ఘణపురం మండలాల్లో కాల్వల గురించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. కాల్వల పరిస్థితి, నీటి విడుదల తదితర అంశాలపై చర్చించారు. ఇంకా రేవల్లిలో పునరావాస కేంద్ర ఇళ్ల స్థలాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీఓ పద్మావతి, సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ సత్యశీలారెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## దళిత చట్టాలను అమలు చేసి వారి అభివృద్ధికి పాటుపడాలి..

**దళితుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుంది.. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,మే 02 ప్రభాతవార్త:** దళిత చట్టాలను పకడ్బందీగా అమలు చేసి వారి అభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఐడీఓసీ లో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,ఎస్పీ రక్షిత కె మూర్తితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేసిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దళిత చట్టాలను కఠినంగా అమలు చేసి వారికి సంక్రమించాల్సిన ప్రతి హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డీవీఎం సభ్యులు, అధికారులు దళిత వాడలను సందర్శించాలని అన్నారు. ఎంపీ రాములు మాట్లాడుతూ ప్రతి జిల్లాకు ఒక పీపీ ఉండాలని ప్రభుత్వానికి లేఖ రాయాలని కోరారు.



మాట్లాడుతున్న మంత్రి



మాట్లాడుతున్న ఎంపి




మంత్రి నిరంజన్ రెడ్డి, ఎంపీ రాములు కు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

కుల వివక్ష లేకుండా ప్రతి గ్రామంలో అందరు కలిసిమెలసి జీవించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే జిల్లాలో దళితుల అభివృద్ధి తదితర అంశాలపై మాట్లాడారు. గ్రామాల్లో కమిటీ సభ్యులు, అధికారులందరు పర్యటించి కుల వివక్ష నిర్మూలించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. దళితుల రావాల్సిన నష్టపరిహారం వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాలో దళిత అభివృద్ధి పథకాలు ఖచ్చితంగా అమలుచేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతినెల పౌరహక్కుల దినోత్సవం నిర్వహించి గ్రామాల్లో అంటరానితనం నిర్మూలన తదితర అంశాలపై ప్రజలతో అవగాహన కల్పించేందుకు సమావేశాలు నిర్వహించి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఎస్పీ రక్షిత కె మూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమానమనే భావనతో ప్రజలు జీవించాలని అన్నారు. దళిత చట్టాలను ఖచ్చితంగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఎస్పీ ఆనంద్ రెడ్డి, ఆర్డీఓ పద్మావతి, కమిటీ సభ్యులు గంధం నాగరాజు, కోళ్ల వెంకటేష్, మీషేక్, మధుకర్, నారాయణ నాయక్, విజయ్, లక్ష్మీ, శ్రీనివాస్ రెడ్డి, అధికారి సుశిత, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్



మాట్లాడుతున్న ఎస్‌పి

## మహబూబ్‌గర్‌లో అభివృద్ధి పనుల పర్యవేక్షణ..

- నిర్విరామంగా ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6వరకు..
- జిల్లా బాస్‌లు బిజీ బిజీ..
- కలెక్టర్ జి.రవినాయక్ అధికారులతో కలిసి పర్యటన
- దివిటిపల్లి ఐటీ పార్క్ సందర్శన
- మే6న మంత్రి కేటీఆర్ రానున్న నేపథ్యంలో ఏర్పాట్ల చర్యలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే2, ప్రభాతవార్త :** జిల్లా బాస్, మెజిస్ట్రేట్ అయిన కలెక్టర్ అంటేనే నిమిషం విశ్రాంతి, తీరిక లేకుండా నిరంతరం కార్యక్రమాలతో బిజీగా ఉండడం సహజమే.ఈ క్రమంలో మే6న మహబూబ్‌నగర్‌కు ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రానున్న నేపథ్యంలో కలెక్టర్ జి రవినాయక్, ఎస్పీ నరసింహతో మంగళవారం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటలకు నిరంతరంగా నిర్విరామంగా పనులను పర్యవేక్షించారు. పట్టణంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి మంత్రి కేటీఆర్ పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న నేపథ్యంలో పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

**పనులను తక్షణమే పూర్తి చేయాలి..**

మే6న మంత్రి కేటీఆర్ పర్యటనకు సంబంధించి పనులను తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ జి రవినాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మంత్రి ప్రారంభించనున్న , శంకుస్థాపన చేయనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన స్థలాలను ఎస్పీ నరసింహతో కలిసి పర్యటించారు. దివిటిపల్లి వద్ద ఐటీ టవర్ ప్రారంభం సందర్భంగా చేసిన ఏర్పాట్లను,జాతీయ రహదారి నుంచి ఐటీ టవర్ వరకు అనుసంధానంగా నిర్మిస్తున్న 100ఫీట్ల వెడల్పు రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని టీఎస్ఐఐసీ అధికారులను ఆదేశించారు. అలాగే పట్టణంలో ఐటీ శాఖ మంత్రి ప్రారంభించనున్న వివిధ జంక్షన్ల వద్ద ప్రారంభోత్సవాల ఏర్పాట్ల పనులను, శిల్పారామం ఏర్పాట్ల పనులను, నక్లెస్ రోడ్డు సుందరీకరణ పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. మిగిలిన పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. శిల్పారామంలో టైల్స్, రంగులు వేయడం వంటి పనులు పెండింగ్‌లో ఉండొద్దని పేర్కొన్నారు.రహదారులపై శానిటేషన్,ఇరువైపులా మొక్కలు నాటడం,చెత్త తొలగింపుపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, అంబేద్కర్ చౌరస్తా,వన్ టౌన్ చౌరస్తా, కేసీఆర్ ఎకో అర్బన్ పార్క్ తదితర చౌరస్తాల అభివృద్ధి పనులను పరిశీలించారు. కలెక్టర్ వెంట ఎస్పీ నరసింహ,రెవెన్యూ అదనపుకలెక్టర్ సీతారామారావు, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్,మున్సిపల్ ఇంజినీర్ సుబ్రహ్మణ్యం, డీఎఫ్‌వో సత్యనారాయణ ఉన్నారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ



శిల్పారామం వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

## అకాల వర్షాలతో అతలాకుతలం..!

- వర్షాకాలాన్ని తలపిస్తున్న ఎండాకాలం
- కుప్పల్లోనే మొలకెత్తుతున్న వరిధాన్యం
- ఆందోళన చెందుతున్న అన్నదాతలు

**దేవరకద్ర,మే 02,ప్రభాతవార్త:**చేతికొచ్చిన పంట కళ్ళ ముందు నాశ నమవుతుంటే అన్న దాత అవేదనకు గుంవుతున్నా డు.అకాల వర్షాలతో అన్నదాతలు అతలాకుతలం అవుతున్నాడు. గత కొన్ని రోజులుగా వరుసగా వర్షాలు కురుస్తుండటంతో వరి పంటకు నష్టం వాటి ల్లుతుంది. దీంతో రైతులకు ఏమి చేయాలో పాలుపోవడం లేదు.ప్రస్తుతం ఎండా కాలం వర్షాకాలాన్ని తలపిస్తుంది.ఓవైపు ఎండలు..మరోవైపు వర్షాలు.ఇది ప్రస్తుత పరిస్థితి. దీంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. చేతికొచ్చిన పంటను వర్షాలు చెడగొడుతున్నాయి.కురుస్తున్న వర్షాలకు అన్నదాతలు అయోమయానికి గురవుతున్నారు. కోసిన వరిధాన్యం కుప్పల్లోనే మొలకెత్తుతున్నాయి.దేవరకద్ర మండలంలోని రైతులు వర్షాల కారణంగా ఆందోళన చెందుతున్నారు. మండలంలో దాదాపు 16వేల7వందల98ఎకరాలలో రైతులు వరిని సేద్యంచేశారు.అయితే దాదాపు70శాతం పంటను రైతులు కోశారు.ఆయాగ్రామాలలో ఇంకా వరిపంటను రైతులు కోస్తున్నారు. చాలా చోట్ల కల్లాల్లోనే వరిధాన్యం నిల్వఉంది.వర్షం కారణంగా కొన్ని గ్రామాలలో వరి పంటకు నష్టం వాటిల్లింది.కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కింది 40శాతం వరిపంట కోతదశలో ఉంది.అయితే మండలంలోని పెద్దరాజ మూర్‌లో వర్షాల కారణంగా వరిపంటకు నష్టం వాటిల్లింది.గ్రామంలో రైతు వెంకట్రామారెడ్డికి చెందిన వరిధాన్యం వర్షాల కారణంగా కుప్పల్లోనే మొలకెత్తింది.



పెద్దరాజమూర్‌లో వాలిన వరిపంట



పెద్దరాజమూర్‌లో వాలిన వరిపంట

**అకస్మాత్తుగా వర్షాలు..** ఉన్నట్లుండి అకస్మాత్తుగా ఒక్కసారిగా ఉరుములు.. మెరుపులు.. ఈదురుగా లులలో కూడిన వర్షం కురుస్తుండటంతో రైతులు కలవరానికి గురవుతున్నారు.ఆరుగాల కష్టపడి పండించిన వరిపంట కళ్ళెదుటే పాడవుతుంటే రైతన్న ఆశలు అడియాశలవుతున్నాయి.చేతికొచ్చిన పంట చేయిదాటుతుం టే రైతన్న విలవిలలాడిపోతున్నాడు.పగబట్టిన పకృతిని చూసి నివ్వెరబో తున్నాడు.తాము ఎదుర్కొంటున్న అదృష్టపరిక్షను ఎలా అదిగమించాలో నని ఆలోచిస్తున్నాడు.దీంతో దేవరకద్ర మండలంలో వర్షం ధాటికి నష్టపో యిన వరిపంట రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి..

**వారి సేవలు గుర్తించే జీతాలు పెంచిన తెలంగాణ సర్కార్**

**ఈనెల నుంచే జీతాలు రూ.1000కు పెంపు**

**పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 2 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వంలోనే పారిశుద్ధ్య కార్మికులకు గుర్తింపు లభించిందని, బిఆర్ఎస్ హయాంలోనే వారి జీతాలు పెరిగాయని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బాదేపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. అంతకు ముందు మున్సిపాలిటీకి సంబంధించి నూతనంగా మంజూరు చేసిన రెండు చెత్తసేకరణ ఆటోలు,రెండు ట్రాక్టర్లు, ఒక వాటర్ ట్యాంకర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికుల నుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల నుంచే పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు మరో రూ. 1000 పెంచిందన్నారు. నాలుగు నెలల ఏరియర్స్‌కు సంబంధించిన డబ్బులు కూడా జమ చేయనున్నట్లు తెలిపారు. గతంలో పారిశుద్ధ్య కార్మికులను ఏ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఇల్లులేని నిరుపేద కార్మికులకు డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం నేతాజీ చౌరస్తాలో జడ్చర్ల, నాగర్‌కర్నూల్ ప్రధాన రహదారిపై వర్షం పడితే నీళ్లు భారీ ఎత్తున రోడ్డుపైన నిలవడంపై కాలనీవాసులు దుకాణదారులతో ఎమ్మెల్యే చర్చించారు. సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ యాదయ్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవిందర్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి, నందకిశోర్‌గౌడ్,దేవా, ఉమాశంకర్‌గౌడ్, అంజి, నాయకులు రామ్మోహన్, బికేర్, టౌగర్ నరసింహులు, జీనురాల సత్యం, మున్సిపల్ కమిషనర్ షేక్ అహ్మద్ పాల్గొన్నారు.



పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం...**

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు సరస్వతి నగర్ కాలనీలో మంగళవారం 160 కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన కాలనీ వాసులతో మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం కమిటి వేయడాన్ని అభినందించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్ష,కార్యదర్శులుగా ఎన్నికైన గౌని వెంకటరెడ్డి, బుక్క రఘులను అభినందించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సతీష్, కాలనీ వాసులు బుచ్చిరెడ్డి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.



సరస్వతి నగర్‌లో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే


వార్త **విలేకరులు కావలెను**

ప్రముఖ తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో వివిధ మండలాలకు పనిచేయుటకు విలేకర్లు కావలెను.

**విలేకరులు కావాల్సిన ప్రాంతాలు**

**వనపర్తి జిల్లా :** పాన్‌గల్, ఖిల్లాఘనపురం, ఆత్మకూర్ , కొత్తకోట, చిన్నంబావి,పెబ్బేర్, పెబ్బేర్ రూరల్, మదనాపురం, గోపాల్‌పేట, రేవల్లి

**అర్హత :** ఇంటర్, డిగ్రీ తెలుగు భాషపై పట్టు, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

**ఇంటర్వ్యూ తేదిః**

తేదిః 6.05.2023 (శనివారం) ఉదయం 11 గం.కు వనపర్తి వార్త కార్యాలయం నందు ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.

సెల్: 9948271112,7702532903

## నేటినుండి శ్రీ లక్ష్మీ నరసింహ్మస్వామి బ్రహ్మోత్సవాలు

**దేవరకద్ర,మే 02, ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానం అనుబంద దేవాలమైన శ్రీ లక్ష్మీ నరసింహ్మస్వామి బ్రహ్మోత్స వాలు బుధవారం నుండి ప్రారంభం కానున్నాయి.ప్రతి ఏడాది స్వామి దిగువకొండ రాయచూర్ అంతరాష్ట్ర రహదారి పక్కన కొలువుదీరిన స్వామి వారి బ్రహ్మోత్స వాలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది,అందులో భాగంగానే ఈ ఏడాది కూడ స్వామి వారి బ్రహ్మోత్స వాలను అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 5వరకు ఈ ఉత్స వాలు జరుగనున్నాయి.


లక్ష్మీ నరసింహ్మస్వామి దేవస్థానం (ఇన్‌సెట్లో) స్వామివారి మూలవిరాట్

**స్వామి వారి విశేషోత్స వాలు..**

శ్రీలక్ష్మీ నరసింహ్మస్వామి ఉత్స వాలలోని మొదటి రోజు బుధవారం స్వామి వారి సన్నిధిలో శుద్ధిపుణ్యహవచనం,అంకురార్పణ,స్నపన తిరుమంజసం,అలంకరణ,హనుమత్‌వాహనసేవ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.అలాగే 4న స్వామివారి కళ్యాణం,గరుఢవాహనసేవ,5న వసంతోత్స వం,అవభృతస్నానం పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.దీంతో స్వామి వారి ఉత్స వాలు ముగుస్తాయి.కావున ఈ ఉత్స వాలకు భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,ఈఓ శ్రీనివాసరాజు కోరారు.

## కార్మికులకు అండ ఎర్రజెండా:సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు

**వనపర్తి టౌన్,మే 02 ప్రభాతవార్త:** ప్రపంచ కార్మికులకు అండ ఎర్రజెండా అని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రాజనగరం కృష్ణయ్య అన్నారు. మంగళవారం వనపర్తి మండల పరిధిలోని రాజనగరంలో మేడే వారోత్స వాల సందర్భంగా ఆయన ఎర్రజెండా ఎగురవేసి మాట్లాడారు. కార్మికులకు కష్టం వస్తే పోరాడేది ఎర్రజెండా మాత్రమేనని అన్నారు. కార్మికులకు వేతనం, ఉద్యోగ భద్రత సంక్షేమ పథకాలు, ఎర్రజెండా పోరాటం వల్లనే వచ్చాయన్నారు. పేదలకు కూలీలకు కష్టమొస్తే కనిపించేది ఎర్రజెండా మాత్రమే అని అన్నారు. కేంద్రం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, నాలుగు కోడులుగా విభజించి నిర్వీర్యం చేసిందన్నారు. చికాగోలో పని గంటల తగ్గింపు కోసం ప్రాణాలు విడిచిన అమరువీరుల సాక్షిగా పని దినం 8గంటల నుండి 10గంటలకు పెంచితే కార్మికులు సహించబోరని అన్నారు. సంపన్నుల కోసమే బీజేపీ పని చేస్తుందని, అధికారం నుంచి సాగనంపితేనే కార్మికులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఐక్యంగా ఎర్రజెండా నీడలో పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షుడు జె.రమేష్, చిలుక కృష్ణయ్య, బలరాం, నాగిరెడ్డి, డి.రాములు, ఆర్.రాములు, ఎస్.బాల్‌రెడ్డి, ఆర్.కృష్ణయ్య, బండి నారాయణ, బాలచంద్రయ్య, వెంకటేశ్వర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి:సర్పంచ్

**కోయిల్‌కొండ, మే 2 ప్రభాతవార్త :** కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రెడ్యానాయక్ గ్రామస్తులకు సూచించారు. మంగళవారం మండలంలోని గంగనాయక్ తండా గ్రామ పంచాయతీలో నిర్వహించిన కంటి వెలుగు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ రెడ్యానాయక్ ప్రారంభించారు. కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి జయరాం, ఈఓఆర్డి శ్రీదేవిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ రెడ్యానాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలోపం ఉన్నవారికి ఉచితంగా వైద్య చికిత్స లు నిర్వహించి ఉచిత అద్దాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మణ్‌నాయక్, వార్డు సభ్యులు మన్యానాయక్, గ్రామపెద్దలు రవినాయక్, అంగన్‌వాడి టీచర్లు భారతమ్మ, చెన్నమ్మ, ఎఎన్ఎం భాగ్యలక్ష్మి, సూర్యకళ, ఆశా కార్యకర్త కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## కార్మికులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి..

### మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని

**కొత్తకోట,మే 02 ప్రభాతవార్త:** భవన నిర్మాణ రంగ కార్మికులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని మున్సి పల్ చైర్‌పర్సన్ సుకేశిని అన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సి పల్ కార్యాలయంలో లేబర్ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బీఓసీ కార్డు కలిగిన భవన నిర్మాణ కార్మికులు 54పరీక్షలు చేయించుకోవచ్చని, ప్రధానంగా రక్తపోటు, చక్కెర, చెవి, కంటి, ఊపిరితిత్తులు, మూత్ర, గుండెపోటు పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఓబీసీ కార్డు కలిగిన భవన నిర్మాణ కార్మికులు ప్రమాదవశాత్తుగా ప్రమాదం జరిగినప్పుడు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకుంటే ఒక రూ.లక్షతో పాటు దహన సంస్కరాలకు రూ.30వేలు అందిస్తున్నారని అన్నారు. అదే మాదిరిగా ఇద్దరు సంతానికి ఆడపిల్లల కాన్పుకు రూ.30 వేలు అందిస్తుందన్నారు. సుమారుగా 150మంది వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్, మున్సి పల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటున్న భవన నిర్మాణ కార్మికులు

## సీఎం సహాయనిధి పేదలకు ఆరోగ్య భరోసా:వైస్ ఎంపిపి

**పెద్దమందడి,మే 02 ప్రభాతవార్త:** సీఎం సహాయనిధి పథకంతో పేదలకు ఆరోగ్య, ఆర్థిక భరోసానిస్తుందని పెద్దమందడి వైస్ ఎంపీపీ టి.రఘుప్రసాద్ అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేతులమీదుగా, మోజర్ల, మద్దిగట్ల గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. మోజర్లకు చెందిన జగదీశ్వర్ రెడ్డి కి రూ.22వేలు, మహేశ్వరి రాములు గౌడ్ రూ.17,500, మద్దిగట్ల గ్రామానికి చెందిన రాధ రాంబాబు రూ.22,500 సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. సీఎం సహాయనిధి పథకంతో పేదలు కార్పోరేట్ వైద్యం చేయించుకొని ప్రాణాలను నెలబెట్టుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో మద్దిగట్ల బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాములు గౌడ్, తదితరులు ఉన్నారు.


సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న మంత్రి

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర,మే 02 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు మంగళవారం 962 కింటాళ్ళ సోన ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.1979 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1573 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## గ్యాస్ వినియోగంపై హెచ్‌పి గ్యాస్ వారి అవగాహన సదస్సు

**మక్తల్, మే 2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని దాసరిదొడ్డి గ్రామంలో హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ శాంతయ్య ఆధ్వర్యంలో అవగా హన సదస్సు స్థానిక గ్రామ పం చాయతీ ఆవరణ దగ్గర నిర్వహిం చారు. ఈ సందర్భంగా శాంత య్య మాట్లాడుతూ వినియోగ దారులు గ్యాస్ వినియోగించేట ప్పుడు తీసుకోవాల్సి న జాగ్రత్త లపై అవగాహన కల్పించారు. అదేవిధంగా కట్టెల పొయ్యిల వల్ల వచ్చే అనర్థాలు ఏంటని వివ రించారు. సిలిండర్‌ను వినియో గించేటప్పుడు సిలిండర్ కింది భాగంలో పెట్టి దానికి కొద్దిగా ఎత్తులో పొయ్యి ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. అదేవిధంగా గ్యాస్ సిలిండర్ ఉపయో గించేవారు ఎల్పీజి బుక్ చేయడానికి కష్టాలు పడాల్సి న అవసరం లేదని సింపుల్‌గా సిలిండర్ బుక్ చేసుకోవచ్చని అన్నారు. ఒక నెంబర్ మా ఏజెన్సీ వారు ఇస్తారు దాన్ని మీ మొబైల్ ఫోన్‌నుండి 9666023456 ఒకసారి డయల్‌చేస్తే ఆటోమెటిక్‌గా మీ గ్యాస్ సిలిండర్ బుక్ అవుతుందని అన్నా రు. కార్యక్రమంలో గ్యాస్ సిలిండర్ ఏజెన్సీ పి. శాంతయ్య, గ్రామ సర్పంచ్ గుళ్ల మారెప్ప,గుళ్ల రాజు, అంగన్‌వాడి టీచర్లు బసవలింగమ్మ, సువర్ణ, ఉపసర్పంచ్ నర్సి ంలు, కృషి ఎంటర్‌ప్రైజెస్ సిబ్బంది పాల్గొన్నారు.



వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# దేశంలో సోషలిజం సాధించడమే సీఐటీయు లక్ష్యం..

**వనపర్తి టౌన్,మే 02 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని సీఐటీయు జిల్లా కార్యాలయంలో వర్షం వచ్చిన, పట్టుదలతో2వ రోజు మేడే వారోత్స వాల సందర్భంగా పాట, మాట కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పాటల పోటీ, ఉపన్యాస పోటీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్‌రాములు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మేడే సీఐటీయు ఆధ్వర్యంలో వారం రోజులు ఘనంగా నిర్వహిస్తున్నందుకు జిల్లా కమిటీకి అభినందనలు తెలిపారు. మున్సి పల్ పట్టణాల్లో సీఐటీయు, గ్రామీణ మండలాల్లో సీఐటీయు-వ్యవసాయ కార్మిక సంఘం-రైతు సంఘాల ఆధ్వర్యంలో వారోత్స వాలు జరుగుతున్నాయని అన్నారు. మేడే స్ఫూర్తి తీసుకురావాలని, కార్మికులు, కార్మికవర్గ సిద్ధాంతాన్ని అర్థం చేసుకోవాలని, పెట్టుబడిదారీ సమాజం ఉన్నంత వరకు కార్మికులకు సమస్యలు తప్పవని ఆయన అన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చిందని, రైతు వ్యతిరేక 3నూతన వ్యవసాయ చట్టాలు తెచ్చిందని అన్నారు. రైతులు 14నెలలు పోరాడి 700మంది ప్రాణాలర్పించి చట్టాలను వెనక్కి కొట్టారని అన్నారు. ఈ దేశంలో కార్మిక వర్గానికి అనుకూలమైన ప్రభుత్వం కేరళ సీపీఎం ప్రభుత్వం అని కేరళలో ఉపాధిహామీని మున్సి పల్ పట్టణాలకు విస్తరించిందని, గ్రామాల్లో ఉపాధి కూలీలకు రూ.700 కనీస కూలీ అందజేస్తుందని తెలిపారు. రూ.4లక్షల పెన్షన్ పేదలకు ఇస్తుందని, అలాంటి రాజకీయాలను అర్థం చేసుకోని కార్మికవర్గం మెలగాలని ఆయన పిలుపునిచ్చారు. సీఐటీయు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ ఐకెపీ వీఓ ఏలు 17రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారని, వారు రూ.3900 జీతంతో వెట్టిచాకిరి చేస్తున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేసి వీఓఏ ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ దేశంలో సోషలిజం సాధించినప్పుడే మన సీఐటీయు లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపీ వీఓఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వి.వెంకటయ్య, జిల్లా కార్యదర్శి ఈశ్వరమ్మ, పాటలు పాడిన కళాకారులు కవిత, ఎం.కురుమయ్య, రాధ, బాలేశ్వరమ్మ, శివలీల, ఉపన్యాస పోటీల్లో పాల్గొన్న వారు బాలరాజు, కవిత, ఎల్లయ్య, బాలస్వామి, రమేష్, ఎ.చంద్రశేఖర్, రాజు నాయక్. వరప్రసాద్, సత్యనారాయణ, అమృతరాజు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయు నాయకులు

## పంచాయతీ కార్యదర్శులు ఇచ్చిన హామీలు అమలు చేయాలి..

### జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం నేత శ్రీనివాస్

**కోయిల్‌కొండ, మే 2 ప్రభాతవార్త :** పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకుడు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. నిరవధిక సమ్మె చేపట్టి మంగళవారంతో ఐదవ రోజుకు చేరుకున్న సందర్భంగా మండల కేంద్రమైన కోయిల్‌కొండలో గల ఎంపిడిఓ కార్యాలయం నుండి స్వామి వివేకానంద చౌరస్తా వరకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అంబేద్కర్ విగ్రహం దగ్గరకు చేరుకుని అంబేద్కర్‌కు సమస్యలను పరిష్కరించాలంటూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేస్తే ప్రభుత్వ ఫలాలు మాకు అందుతాయన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ ఉద్యోగికి రెండు సంవత్సరాల ప్రొహిబిషన్ పీరియడ్ మాత్రమే ఉంటుంది. కానీ అందుకు భిన్నంగా మాకు ఈ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంవత్స రాల పీరియడ్‌ను విధించనుందని అయినా ప్రభుత్వం ఇచ్చిన గడువును పూర్తి చేసిన పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయకపోవడం చాలా బాధగా ఉందన్నారు. మేమంతా పంచాయతీ కార్యదర్శులం నిరవధిక సమ్మెకు దిగడంతో గ్రామీణ ప్రాంతాలలో పరిపాలన కుంటుపడుతుందన్నారు. ప్రజావసరాలను తీర్చే మాకు మా న్యాయమైన డిమాండ్లను తీర్చాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించి మా న్యాయమైన కోరికలను తీరుస్తుందనే నమ్మకం మాకు ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అవార్డులు రావడానికి కీలక భూమిక పోషించామన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సంతోష్, శ్రీలత,నరేష్, రఘుమారెడ్డి, వెంకటేష్, చైతన్య, రోజారాణి, రజిత, స్రవంతి, సునిత, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెలో మాట్లాడుతున్న శ్రీనివాస్

## వల్లూరు, బట్లదిన్నె గ్రామాలను కొత్త ఎర్రవల్లి మండలంలో కలపాలి

**ఇటిక్యాల, మే 2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా గ్రామ పంచాయతీలోని ప్రజల ఆకాంక్ష మేరకు కొత్తగా మండలంగా ఏర్పాటు చేసేందుకు ఈనెల 18 తేదీన గెజిట్ నోటిఫికేషన్ ప్రభుత్వం జారీ చేసింది. నోటిఫికేషన్ల 15 రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణకు గడువు ఇవ్వగా అందులో భాగంగా వల్లూరు, బట్లదిన్నె గ్రామాలను కొత్త ఎర్రవల్లి మండలంలో చేర్చాలని ఇప్పటికే కలెక్టర్‌కు ఆ గ్రామాల ప్రజలు వినతి పత్రం సమర్పించారు. అదేవిధంగా పై గ్రామాల ప్రజలు రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ చల్లావెంకటరామిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి ఎర్రవల్లి కొత్తమండలంలో వల్లూరు, బట్లదిన్నె గ్రామాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి ఆయన లెటర్ హెడ్‌లో వల్లూరు, బట్లదిన్నె గ్రామాలను కొత్తగా ఏర్పాటయ్యే విధంగా చూడాలని ఎమ్మెల్సీ ఇచ్చిన లెటర్‌హెడ్‌ను మంగళవారం వల్లూరు, బట్లదిన్నె గ్రామాల నాయకులు జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో కలెక్టర్ వల్లూరు క్రాంతిని కలిసి వినతి పత్రం సమర్పించారు. వల్లూరు బట్లదిన్నె గ్రామాల ప్రజలకు కొత్త ఎర్రవల్లి మండలం చేరుకునేందుకు రవాణా సౌకర్యం బాగా ఉందని అలాగే వల్లూరు గ్రామ రైతులకు ప్రజలకు ఎర్రవల్లి చౌరస్తాలో గల సంగమేశ్వర గ్రామీణ బ్యాంకులోనే రైతులకు చెందిన రుణాలు అందుతున్నాయని జిల్లా కలెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో జడ్పీటిసి హనుమంతు, షేక్‌పల్లి సర్పంచ్ రవిందర్‌రెడ్డి, అలంపూర్ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రామ్‌దేవ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనాథ్‌రెడ్డి, బట్లదిన్నె సత్యారెడ్డి, వల్లూరు మాజీ ఎంపిటిసిలు రవిప్రకాష్, కృష్ణ, ప్రతాప్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న ఆయా గ్రామాల నాయకులు

## అకాల వర్షాల వల్ల తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలి..

### రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి

**వనపర్తి టౌన్,మే 02 ప్రభాతవార్త:** అకాల వర్షాల వల్ల తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలని, అదే విధంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని వనపర్తి జిల్లా రైతు సంఘం కార్యదర్శి పరమేశ్వర చారి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రైతులకు చాలా వరకు నష్టం వాటిల్లినందున ప్రభుత్వ అధికారులతో సర్వే చేయించి నష్టపోయిన రైతులందరికి ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని, ఇప్పటికే రైతులు బ్యాంకుల్లో అప్పులతో కూరుకుపోయి, ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర అధిక వడ్డీలు చేసి చేతికి వచ్చిన పంట నేలపాలై ఇంకా అప్పుల పాలయ్యే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లుగా ఒక ఎకరా వరి పంటకు పెట్టుబడి కోతలతో కలుపుకొని మార్కెట్ కు వచ్చే వరకు సుమారు రూ.40వేలు అవుతుండగా పంట మాత్రం ఒక ఎకరానికి వరి దిగుబడి 15 క్వింటాళ్ల నుంచి 17క్వింటాళ్ల వరకు మాత్రమే దిగుబడి రావడంతో చాలా మంది రైతులు పెట్టిన పెట్టుబడులు రాక, రైతులు అప్పుల పాలవుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పంట నష్టపోయిన రైతులకు వరికి రూ.20వేలు, వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.30వేల చొప్పున నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేవారు. ఏ ప్రభుత్వాలైనా రైతును రాజును చేస్తామని చెప్పే వరకే కానీ రైతులకు ఇచ్చిన హామీలు మాత్రం శూన్యం ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి తక్షణమే రైతులకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు చిన్న వెంకటయ్య, నరసింహ, శ్రీనివాసులు, రాములు, తదితరులు ఉన్నారు.


రైతులతో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి

## పోలీస్ సిబ్బందికి విడతల వారిగా ఫస్ట్ రెస్పాండర్ శిక్షణ..

### ప్రజలను కాపాడేందుకు పోలీస్ సిబ్బందికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుంది:జిల్లా ఎస్పీ కె.సృజన

**గద్వాల ప్రతినిధి, మే 2 ప్రభాతవార్త :** ఎవరైనా యాక్సి డెంట్స్, హార్ట్ ఎటాక్, ఫిడ్స్, పాము కాటుకు, కరెంట్ షాక్‌కు గురైనప్పుడు ఆ అత్యవసర సమయంలో అందించే యాక్సి డెంట్ ఫస్ట్ రెస్పాండర్ పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులను, విధులలో ఉన్నప్పుడు ప్రజలను కాపాడేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని కావున ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది ఈ శిక్షణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ సృజన తెలిపారు. జిల్లా ఎస్పీ సృజన ఆదేశాల మేరకు జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో సాయుధ దళ డీఎస్పీ ఇమ్మానియేల్ పర్యవేక్షణలో పోలీస్ శాఖలోని సివిల్, ఏఆర్, ట్రాఫిక్, హోంగార్డు సిబ్బందికి సంబంధించి మొత్తం 80 మందికి గద్వాల పట్టణంలోని జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో అత్యవసర పరిస్థితి ఎలా గుర్తించాలి, రోడ్డు ప్రమాదాలు, క్షతగాత్రులకు ప్రథమ చికిత్స చేయడం ఆసుపత్రికి తరలించడం, ఎలర్జీ, వెన్నునొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది,ఛాతినొప్పి, డీహైడ్రేషన్, అతిసారం, ఫిడ్స్, మూర్ఛ, తలనొప్పి, తక్కువ బ్లడ్ ప్రెషర్, పక్షవాతం / బ్రెయిన్ అటాక్, పిల్లల్లో జ్వర సంబంధమైన ఫిట్స్ మూర్ఛలు, ఆకస్మిక శిశు మరణాలు, బ్లీడింగ్, కంటి గాయాలు, విద్యుద్ఘాతం, పాముకాటు, మానసిక ఆరోగ్యం, ఆత్మహత్య, తదితర అంశాల గురించి ప్రథమచికిత్స ఎలా చేయాలి ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు ఎలా బతికించవచ్చనే అంశాలపై ట్రైనింగ్ నిర్వహించారు.

ఎస్పీ మాట్లాడుతూ యాక్సి డెంట్ జరిగినప్పుడు గాని, పాముకాటుకు గురైనప్పుడు, ఫిట్స్‌కు, కరెంటు షాక్ గురైనప్పుడు అత్యవసర సమయంలో ఏంచేయాలో చాలా మందికి తెలియదని ఆ గోల్డెన్ అవర్‌లో ప్రమాదాలకు గురైన వారిని కాపాడేందుకు ఈ యాక్సి డెంట్ గురైనప్పుడు ఇలాంటి ప్రథమ చికిత్స అందించి కాపాడవచ్చన్నారు. చాలా మంది నిర్లక్ష్యంగా వాహనాలను నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై మరణిస్తే ఆ కుటుంబంలో తీరని వేదన మిగలడంతో పాటు కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబాలు వీధిన పడుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ, ఆఫీస్ ప్రోగ్రాం అధికారి డా. రాజు, ఆర్ఐలు నగేష్, పెద్దయ్య, సివిల్, ఏఆర్ ట్రాఫిక్, హోంగార్డు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ


పోలీస్ సిబ్బందికి శిక్షణ ఇస్తున్న దృశ్యం

## బాలుడిని మింగిన బావి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే2, ప్రభాతవార్త :** ఈత సరదా నిండు ప్రాణాన్ని బలితీసుకున్నది. నిర్లక్ష్యం ఎవరిదైనా పోయింది మాత్రం నిండు జీవితమే. స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లి బావిలో గల్లంతైన బాలుడి కథ విషాదంగా ముగిసింది. రాజాపూర్ మండలం ఖానాపూర్‌లో రంగారెడ్డి గూడకు చెందిన దీక్షిత్ రెండు రోజుల కిందట ఈతకు వెళ్లి గల్లంతైన విషయం తెలిసిందే. ఈక్రమంలో సోమవారం రాత్రి నుంచి ఎస్సై వెంకట్‌రెడ్డి, తాసిల్దార్ రామ్‌బాయ్ గాలింపు చేపట్టారు. నీటని మోటర్ల ద్వారా బయటికి తొలగించారు. మంగళవారం మధ్యాహ్నం వరకు మృతదేహాన్ని వెలికితీశారు. బాలుడి మృతదేహాన్ని చూసిన కుటుంబీకులు, స్థానికులు బోరునవిలపించారు.

## రేపటి నుంచి అక్షర ఉచిత వేసవి శిక్షణ..

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే2, ప్రభాతవార్త:** ఎన్‌జీవోస్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో అక్షర, యువజాగృతి ఫౌండేషన్ సవయుక్తంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా విద్యార్థులకు అక్షర ఉచిత ఆన్‌లైన్ వేసవి శిక్షణను బఉధవారం నుంచి ప్రారంభించనున్నట్లు యువ జాగృతి ఫౌండేషన్ అధ్యక్షుడు, శిక్షణ కో ఆర్డినేటర్ గంగుల మధుసూదన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ శిక్షణలో భాగంగా మాథ్స్ ఓరియంటేషన్, వేదిక మాథ్స్, కంప్యూటర్, డ్రాయింగ్, కరాటే, హ్యాండ్ రైటింగ్, ధాన్యం, యోగా, వ్యక్తిత్వ వికాసం వంటి తరగతులు నెల రోజులపాటు ఉచితంగా శిక్షణ అందిచనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లా విద్యార్థులతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఇతర జిల్లాల విద్యార్థులు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వాట్సాప్ ద్వారా ఖహాయ్ అక్షర' అని టైప్ చేసి 7036259922 నెంబర్‌కు పంపిస్తే గ్రూప్‌లో జాయిన్ కాబడి లింక్స్ వస్తాయని తెలిపారు. పూర్తి వివరాలకు వల్లూరి నాని సెల్ 9652831538 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం..



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే2, ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సి పాలిటీ పరిధిలోని 5వ వార్డులో నాగసాల గ్రామం కోట మైసమ్మ దేవాలయం వద్ద సీసీ రోడ్డు పనులను మున్సి పల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ప్రతి వార్డుకు సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. వంద శాతం సీసీ రోడ్లు నిర్మాణమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నవనీత కొండల్, ఉమాశంకర్‌గౌడ్, బుక్క మహేశ్,ఆలూరి శశికిరణ్, నాయకులు పాలాది రామ్మోహన్, కొండల్, టైగర్ నర్సింహ, బీకేఆర్, రాజు, యాదయ్యగౌడ్, హుస్సేన్, రఘు, ఎల్‌ఐసీ చెన్నయ్య, వెంకటేష్, బాలస్వామి, ఎత్తయ్య,గణేశ్, నాగరాజు, శివ, ఖాజా ,తదితరులు పాల్గొన్నారు.

## రాజోళిలో గ్రామస్థులకు కంటి పరీక్షలు

**దేవరకద్ర,మే 02 ప్రభాతవార్త:** కౌకుంట్లలో మండలం రాజోలిలో మంగళవారం కంటివెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్థులకు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యంపీటీసీ కిష్టన్న,సర్పంచ్ కృష్ణవేణి రామకృష్ణ, ఉపసర్పంచ్ నాగిరెడ్డి,వైద్యురాలు సౌమ్య,వైద్యసిబ్బంది, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాపై అఖిల పక్ష సమావేశం..

**కొత్తకోట,మే 02 ప్రభాతవార్త:** ఓటర్ జాబితాపై తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం కొత్తకోట, మదనాపురం మండలాలకు సంబందించిన అచలపక్ష సమావేశాన్ని తహసిల్దార్ బాల్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఓటర్ జాబితా ప్రచురించబడుతుందని, దానిలో కొత్తగా మార్పులు, చేర్పులు, సవరణలు కూడా ఉంటాయని తెలిపారు. తొలగించిన ఓట్లపై ఏమైనా పొరపాటు ఉంటే తహసిల్దార్ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ వామన్‌గౌడ్, అచలపక్ష నేతలు, వివిధ మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

## వాన బీభత్సవం..తడిసిన ధాన్యం..



**వీపనగండ్ల,మే 02 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు తడిసిన ధాన్యాన్ని వీపనగండ్ల మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులు రాత్రి, పగలు కష్టపడి నాలుగు నెలలుగా పండించిన ధాన్యం అకాల వర్షాలకు తడిసిపోవడం వల్ల మాకు కన్నీటిని మిగిల్చిందిని, తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసి నష్టపోయిన తమను ఆదుకోవాలని రైతులు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు అధైర్యపడొద్దని, వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పుడు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, ప్రతి గింజను కొనుగోలు చేస్తామని, తడిసిన ధాన్యాన్ని కూడా కొంటామని చెప్పడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. కావున రైతులు ధైర్యంగా ఉండాలని ఆయన సూచించారు. రైతుల సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, రైతుల ప్రతి గింజను కొనే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డల ఆంజనేయులు, ఎత్తం వెంకటేష్, గంగయ్య యాదవ్, స్వామి యాదవ్, శివ యాదవ్, బాలస్వామి యాదవ్, ఆంజనేయులు యాదవ్ తదితర రైతులు ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే అన్నదాతలకు అపారనష్టం

**■ బీజేపీ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు మద్దిగట్ల శ్రీనివాస్‌రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,మే 02 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే అన్నదాతలకు అపారనష్టం వాటిల్లిందని జిల్లా బీజేపీ కిసాన్‌మోర్చ అధ్యక్షుడు మద్దిగట్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు కొత్తకోట మండలంలోని మిరాశపల్లి గ్రామంలో నీటి మునిగిపోయిన వరిధాన్యాన్ని ఆయన పరిశీలించి రైతులను ఓదార్చారు. గ్రామంలో నేటి వరకు వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయలేదని, గత 15రోజుల నుండి ఇక్కడే ధాన్యాన్ని ఆరబెట్టుకుని కుప్పలు పోసుకున్నామని మా ధాన్యాన్ని వారం రోజుల క్రితమే ప్రభుత్వం కొనుగోలు చేసి ఉంటే మాకు నష్టం జరిగేది కాదని రైతులు వాపోయారు. వరి కుప్పలను బీజేపీ నాయకుల సాయంతో కాల్వలు తీసి నీళ్ల బయటకు పంపించామని రైతులు తెలిపారు. ఈ విషయమై స్థానిక ఎంఆర్‌ఓ ని ఫోన్ లో సంప్రదించగా వెంటనే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తడిసిన వడ్ల కు మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని బీజేపీ పార్టీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో కొత్తకోట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ భరత్ భూషణ్, మీరశపల్లి ఎంపీటీసీ శైలజ, పీఎసీఎస్ చైర్మెన్ నీలవర్ధన్, ఇందిరమ్మ, బీజేపీ మండల ఉపాధ్యక్షులు శివ శంకర్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, మండల దళిత మోర్చ అధ్యక్షులు మొగులయ్య, శేఖర్ రెడ్డి, రైతులు కేశవరెడ్డి, బాబుసాగర్, రాజునాయక్, వెంకటయ్య, అంజినాయక్, గట్టు, కురుమయ్య, గట్ల రామచంద్రయ్య, పుట్ట రాములు శ్రీను, జంపన్న, గోపాల్‌రెడ్డిలు ఉన్నారు.



తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పారిశుధ్య కార్మికులు

**కల్వకుర్తి, మే 02 ప్రభాతవార్త:** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే రోజున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పారిశుధ్య కార్మికుల వేతనాలను పెంచినందకు మంగళవారం కల్వకుర్తి మున్సిపాలిటిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ ఎడ్మ సత్యం అధ్యక్షతన సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే రోజున సోమవారం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సారథ్యంలోని ప్రభుత్వం మే డే కానుకగా శుభవార్త అందించారన్నారు. కార్మికులు మాట్లాడుతూ మా యొక్క సేవలను గుర్తించి మేడే కానుకగా రూ.1000లు వేతనం పెంచినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, నాయకులు వెంకటయ్యగౌడ్, దుర్గయ్య, మున్సిపల్ ఇంజనీర్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నిజాయితీ చాటుకున్న షాప్ ఓనర్ షకీల్‌ను అభినందించిన ఎస్సై

**నారాయణపేట ప్రతినిధి, మే 2 ప్రభాత వార్త:** కర్ణాటక రాష్ట్రం గురుమిట్కల్ తాలూకా దేవరపల్లి గ్రామానికి చెందిన మేలిగిరి బసప్ప అనే వ్యక్తి కూతురు వివాహ నిమిత్తం చేయించుకున్న బంగారు నాను 2 తులాలు జిల్లా కేంద్రం లోని బంగారు షాపులో తీసుకుని బట్టలు కొనడానికి ఎ.ఎ బ్రదర్స్ టెక్స్ టైల్స్, ఓల్డ్ బస్టాండ్ దగ్గర గల షాపులో బట్టలు కొని బంగారు నానుగల కవర్‌ను అక్కడే మరిచి వెళ్లిపోయాడు. అది గమనించిన షాప్ ఓనర్ షకీల్ బంగారు ఉన్నకవర్‌ను కానిస్టేబుల్ రాజు ద్వారా పోలీస్ స్టేషన్‌లో ఎస్సైకి ఇచ్చారు. ఎస్సై మెలిగిరి బసప్ప వివరాలు విచారించి పోలీస్ స్టేషన్‌లో బంగారం నాను కవర్‌ను తిరిగి అతనికి ఇవ్వడం జరిగింది. బట్టల షాపు ఓనర్ షకీల్ నిజాయితీకి మెచ్చి ఎస్సై శాలువాతో సన్మానించి అభినందించారు. కూతురు పెళ్లికోసం చేయించిన బంగారు నానును తిరిగి ఇచ్చినందుకు ఎస్సై సురేష్ కానిస్టేబుల్ రాజుకు, షాప్ ఓనర్ షకీల్‌కు బసప్ప కృతజ్ఞతలు తెలిపారు.



బంగారు అందజేస్తున్న దృశ్యం

## జిల్లా గ్రంథాలయంలో నూతన కంప్యూటర్ల విభాగం ప్రారంభం

**గద్వాల ప్రతినిధి, మే 2 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా గ్రంథాలయం సంస్థలో రూ. 6 లక్షల వ్యయంతో నూతన కంప్యూటర్ విభాగం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతన కంప్యూటర్ విభాగాన్ని రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్ ఎమ్మెల్యేకు, ఛైర్మన్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రంథాలయంలో విద్యా ర్థులు లైబ్రరీ ద్వారా వివిధ రకాల పోటీ పరీక్షలకు సన్నద్ధం అవడం కోసం నూతన కంప్యూటర్ విభాగ లైబ్రరీని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్‌ను చదువుకోవడానికి వివిధ అధ్యయన పుస్తకాలను విద్యార్థినీ, విద్యార్థులు అందుబాటులో ఉంచడం జరిగిందని, అదేవిధంగా ప్రస్తుతం ప్రపంచంలోని పరిజ్ఞానం అంతా విద్యార్థులకు అందాలని విషయాలను త్వరగా తెలుసుకోవడానికి విద్యార్థినీ, విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండే విధంగా ప్రస్తుతం కంప్యూటర్ పరిజ్ఞానం ఉండే విధంగా ప్రస్తుతం కంప్యూటర్ ఎంతో ఉపయోగకరమైనది.లైబ్రరీ ఛైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గద్వాల విద్యా వ్యవస్థలో నూతన శకం ప్రారంభమైందని గద్వాల విద్యార్థుల గురించి అనునిత్యం ఆలోచించే ఎమ్మెల్యే కాలేజీలలో నూతన కోర్సులు, గురుకుల పాఠశాలలు, నర్సింగ్ కళాశాల, పాఠశాలల్లో వసతులు, కెసిఆర్ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణ, గద్వాల పట్టణంలో అన్ని వసతులతో నూతన లైబ్రరీ కూడాఅందుబాటులోకి తెచ్చామని అందుకే రూ.6 లక్షల వ్యయంతో నూతన కంప్యూటర్లను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప,జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబురామన్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీధర్‌గౌడ్,ఎంపిపి విజయ్, కౌన్సిలర్లుఅరుణ, నరహరిగౌడ్, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు జనార్ధ న్‌రెడ్డి, శేఖర్, జిల్లా గ్రంథాలయ అధికారి రామాంజనేయులు పాల్గొన్నారు.

## ధ్యానం ట్రాక్టర్‌పై నుండి జారిపడి హమాలీ మృతి

**మక్తల్, మే 2 ప్రభాతవార్త:** మక్తల్ వ్యవసాయ మార్కెట్‌ను ధాన్యం బస్తాలు తరలిస్తున్న ట్రాక్టర్‌పై నుండి కర్రెం అంజప్ప (48)జారి కిందపడి చనిపోయిన సంఘటన మక్తల్ బస్టాండ్ పరిసర ప్రాంతంలో జాతీయ రోడ్డుపై మంగళవారం మధ్యాహ్నంజరిగింది. హమాలీల కథనం ప్రకారం మాద్వారం గ్రామం నుండి ఓ రైతుకు సంబంధించిన వరిధాన్యంను మక్తల్ మార్కెట్‌కు తరలిస్తుండగా పట్టణంలోని బస్టాండ్ మలుపు దగ్గర ధ్యానం బస్తాలపై నుండి జారి కిందపడడంతో సున్నిత అవయవాలు గాయాలతో చితికిపోయి చనిపోవడం జరిగింది. మృతుడి భార్య కర్రెంపద్మ మేరకు కేసు నమోదు చేసుకున్నమక్తల్ ఎస్సై పర్వతాలు పోస్టుమార్టంకైసివిల్ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి ఇద్దరు కూతుళ్లు, ఇద్దరు కొడుకులు ఉన్నట్లు సమాచారం.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపిపి

**మిడ్జిల్, మే 2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని భైరంపల్లి కంచనపల్లి వల్లభరావుపల్లి గ్రామాలలో మంగళవారం వరి కొనుగోలు కేంద్రాలను ఎంపిపి బరిగల సుదర్శన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతిజ్ఞను కొంటామని ఇది రైతు సంక్షేమం కోరే ప్రభుత్వమని రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే గింజలను అమ్ముకోవాలని రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటామని ఆదుకుంటుందని భరోసానా ఇచ్చారు. అనంతరం ఎంపిపి బరిగల సుదర్శనను ఆయా గ్రామాల రైతులు నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లమ్మ,వీరయ్య,అక్తరుబేగం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాడయ్య, ఎంపిటిసి మాజీ శివప్రసాద్, శంకరయ్య, రైతు సమన్వయ కమిటి మండల అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, టిఆర్ఎస్‌వి మండల అధ్యక్షుడు నవీనాచారి, శ్రీనివాస్‌గుప్తా, ఆంజనేయులు, మురళీధర్‌గౌడ్, రఘురాములు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతేనే పట్టించుకుంటారా..?

**● కల్వెట్ నిర్మించరు..రోడ్డు వేయరు..!**

**● జగత్పల్లి దగ్గర ప్రమాదభరితంగా మూలమలుపు**

**పెద్దమందడి,మే 02 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జగత్పల్లి దగ్గర ఉన్న మూలమలుపు ప్రమాదభరితంగా తయారైంది. ప్రాణాలుపోతే తప్ప పట్టించుకోరా అనే ప్రశ్న ప్రజల్లో తలెత్తుతుంది. వనపర్తి నుండి జగత్పల్లి మీదుగా వెళ్లే మనిగిళ్ల పెద్దమందడి, అల్వాల, చిన్నమందడి తదితర గ్రామాల ప్రజలకు ఈ రహదారే ప్రాణ సంకటంగా మారింది. గత రెండు సంవత్సరాల క్రితం జగత్పల్లి చెరువు నుండి సాగునీరు వచ్చే కాల్వకు మరమ్మత్తు చేయడంతో ఇక్కడ ఉన్న పాత కల్వెర్టును గ్రామస్థులు తొలగించడం జరిగింది. దీంతో రోడ్డు ఇరుకుగా మారి ప్రయాణానికి ఇబ్బందికరంగా తయారైంది. అటువైపు నుండికలెక్టర్, మండల,జిల్లా అధికారులు ప్రతి రోజు మండల కేంద్రానికి వెళ్తున్నప్పటికీ ఈ రోడ్డుపై కల్వెర్టు నిర్మించడానికి మోక్షం లభించడంలేదని బస్సు, ట్రాక్టర్లు, కార్లు ఇతర భారీ వాహనదారులు ఈ రోడ్డు దగ్గర చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి. అటుపక్కనే వ్యవసాయ పొలాలు ఉండడం రోడ్డు కూడా కోతకు గురికావడంతో ఇబ్బందులు తప్పడం లేదు.పంచాయితీరాజ్ అధికారు, ఇక్కడ కల్వెట్ నిర్మాణానికికనీసం ప్రతిపాదనలు కూడా పంపకపోవడంతో ఆయా గ్రామాలప్రజల నుండిఅధికారుల పనితీరుపై విమర్శలు వెల్లువెత్తున్నాయి.



ప్రమాదభరితంగా ఉన్న జగత్పల్లి దగ్గర మూలమలుపు

# అధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత..



ఉత్సవాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**వెల్దండ, మే 02 ప్రభాతవార్త:** అధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో కుర్మ కులస్థుల ఆరాధ్య దైవమైన బీరప్ప పండుగ ఉత్సవాలకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ముఖ్య అతిథులుగా హజరయ్యారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, సర్పంచ్ కొంగళ్ల జయమ్మ, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్యలు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవా మార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖసంతోషాలు విరజిల్లుతాయన్నారు. ఆధ్యాత్మికచింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జమ్ముల శ్రీకాంత్, వెంకటయ్యగౌడ్, బాలకృష్ణ,రాఘవేందర్,యాదయ్య,వెంకటేష్, తదితరులు ఉన్నారు.

# రైతులు అధైర్య పడవద్దు : ఎమ్మెల్యే

**అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించిన గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి**

**కెటిదొడ్డి, మే 2 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గం కెటిదొడ్డి మండల పరిధిలోని గంగన్‌పల్లి, కొండాపురం గ్రామాలలోని అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే వరి పొలంలోకి వెళ్లి వరి పంటను పరిశీలించారు. అదేవిధంగా మామిడి తోటలో కూడా పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు అధైర్య పడవద్దని అకాలవర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు తగు నష్టపరిహారాన్ని అందిస్తామని,గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఈ వేసవి కాలంలో వర్షాలు రావడం, రాష్ట్ర వ్యాప్తంగా రెండు, మూడు రోజుల నుంచి అకాల వర్షాలు రావడం వల్ల రైతులకు చేతికొచ్చిన పంట నాశనం కావడం జరిగిందన్నారు. ప్రకృతి వైపరిత్యాల వల్ల వర్షాలు రావడం జరిగిందని పేర్కొన్నారు. పంటలు అకాల వర్షం కారణంగా దెబ్బతిన్న రైతుల వివరాలు అధికారులు పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదికను పంపించాలని కోరారు. వ్యవసాయ మంత్రి దృష్టికి ఫోన్ ద్వారా మాట్లాడి తీసుకెళ్లి సీఎం కెసిఆర్ రైతుల కష్టాలు తెలిసిన నాయకుడు, కాబట్టి వెంటనే ప్రభుత్వం తరపున ఏదో ఒకరూపంలో మా ప్రాంత రైతులను ఆదుకోవాలని వ్యవసాయశాఖ మంత్రిని కోరారు. మంత్రి కూడా వెంటనే సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి రైతులను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటిసి రాజశేఖర్, వైస్ ఎంపిపి రామకృష్ణనాయుడు, సర్పంచ్ సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రధర్‌రావు, తహసిల్దార్ సుందర్‌రాజు ,అధికారులు రైతులు పాల్గొన్నారు.



అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

# ఘనంగా శ్రీశ్రీ గజలమ్మ, శ్రీశ్రీ మైసమ్మ బోనాల జాతర

**నారాయణపేట ప్రతినిధి, మే 2 ప్రభాతవార్త:** మండలంఒని అప్పిరెడ్డిపల్లి గ్రామంలో శ్రీశ్రీ గజలమ్మ, శ్రీశ్రీ మైసమ్మ బోనాల జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో భక్తులు, మహిళలు తమ ఇళ్లలో ప్రత్యేక వంటాకాలతో భోజనాలు తయారు చేసుకుని నైవేద్యాలు సమర్పించి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో కలిసి ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. గ్రామంలో బోనాలతో మహిళలు, భక్తులుగా డప్పుచప్పుల మోతలతో ఆలయానికి తరలివెళ్లారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మొక్కుబడులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రభావతి సుభాన్‌రెడ్డి, ఎంపిటిసి విజయలక్ష్మి విశ్వనాథ్, వార్డు మెంబర్లు మల్లేష్, సాయిలు, ప్రశాంత్ వివిధ గ్రామస్తులు, గ్రామపెద్దలు, బాలప్ప, బొక్క నర్సింహులు,కాశినాథ్, ఆర్ఎంపి బాలు,దస్తప్ప, హన్మంతు, వెంకప్ప,బాలకిష్టప్ప,సూర్యతేజ,మాణిక్యప్ప,గజలప్ప,యువకులు, మహిళలు పాల్గొన్నారు.





బోనాలతో బయలుదేరిన మహిళలు

# రేషన్ షాపుల్లో 12 రకాల నిత్యావసర సరుకులు అందించాలి

**నారాయణపేట ప్రతినిధి, మే 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ రేషన్ షాపుల్లో 12 రకాల నిత్యావసర సరుకులు అందించాలని చెప్పి రాష్ట్ర వ్యాప్తంగా పివైఎల్, పిఒడబ్ల్యు రాష్ట్ర కమిటి పిలుపు మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్‌కు పివైఎల్ పిఒడబ్ల్యు నాయకులు కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గతంలో రేషన్ షాపుల్లో 12 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేసేవారని,తెలంగాణ వచ్చిన తర్వాత పూర్తిగారద్దుచేసి దొడ్డుబియ్యం మాత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. అసలే ఒకపక్క కూరగాయల రేట్లు మార్కెట్లో స్థోమతకు మించి ధరలు పెరుగుతూ ఉండంతో పేద ప్రజలు, సామాన్య ప్రజలు కొనుక్కో లేని పరిస్థితుల్లో ఉన్నారనిఆవేదనవ్యక్తం చేశారు.ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్, ప్రగతిశీలమహిళా సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి సౌజన్య, ప్రగతిశీల యువజన సంఘం సలీం, పివైఎల్ జిల్లాకార్యవర్గ సభ్యులు రాము, డిఒడబ్ల్యు జిల్లా ఉపాధ్య క్షురాలు భాగ్యలక్ష్మి, పివైఎల్‌నాయకులు నరసింహ,పిఒడబ్ల్యు జిల్లా నాయకులు చంద్రకళ, పార్టీమండల కార్య దర్శి నరసింహ,టౌన్ కార్యదర్శి కె.నారాయణ, ఐఎఫ్‌టియుజిల్లా కోశాధికారి పాల్గొన్నారు.



వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

# భారత్ మాలలో నిర్దిష్టమైన కొలతల సర్వేను తనిఖీ చేసిన తహసీల్దార్

**మక్తల్, మే 2 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలో భారత్‌మాల రోడ్డు సర్వేలో భాగంగా మంగళవారం రోజు అధికారులు వేరియేషన్ సర్వే నిర్వహించారు. జడ్చర్ల హైవే నుండి మక్తల్ నియోజకవర్గంలోని రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న కృష్ణానది వరకు భారత్‌మాల రోడ్డు కోసం సర్వే నిర్వహించి భూములు సేకరించడం జరిగింది. భూములు కోల్పోతున్న రైతులు ప్లాట్ల వ్యవసాయ భూమిలో హక్కుల పత్రాల ప్రకారం నిర్దిష్టమైన కొలతలతో రోడ్డుకోసం సర్వే నిర్వహించాలని అధికారుల ఆదేశాల మేరకు అధునాతనమైన సాంకేతిక పరికరాలతో ఇంతకు ముందు సేకరించిన భూముల్లో సర్వే వెరిఫికేషన్ సర్వే నిర్వహిస్తునానమని భారత్ మాలలో భూములు కోల్పోతున్న యజమానులకు ఈ కొలతలతో ప్లాట్లు కోల్పోతున్న భూమికి ఖచ్చితమైన నష్ట పరిహారం లెక్కించడానికి వీలుంటుందని సర్వేయర్లు తెలిపారు. ఈ సర్వేలో బండారి క్రిష్ణ, విజయ్‌కుమార్, బాలరాజు, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన మంత్రి

**వనపర్తి ప్రతినిధి,మే02 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి విడుదలైన చెక్కులను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అందజేశారు. వనపర్తి పట్టణానికి చెందిన 24వ వార్డు నాగరాజుకు బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు వజ్రాల రమేష్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

## మంత్రి నిరంజన్ రెడ్డిని సన్మానించిన కాంట్రాక్టు హెల్త్ అసిస్టెంట్ ఉద్యోగులు

**వనపర్తి టౌన్,మే 02 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న కాంట్రాక్టె హెల్త్ అసిస్టెంట్‌లను రెగ్యులర్ చేసిన సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని మర్యాదపూర్వ కంగా కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా హెల్త్ అసిస్టెంట్‌లు రాజశేఖర్, లక్ష్మిరెడ్డి, గోపాల్‌రెడ్డి, గంధం రాజు, రాములు, సాయన్న, తిరుపతయ్య, రాజశేఖర్ రెడ్డి, ఏఎన్ఎమ్ మహిముదా, తదితరులు ఉన్నారు.



## వ్యవసాయశాఖ మంత్రికి ఘన సన్మానం

**వనపర్తి ప్రతినిధి,మే 2 ప్రభాతవార్త:** డా.బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయం ప్రారంభోత్సవం చేసి మొట్టమొదటి సమా వేశంలో పాలమూరు- రంగారెడ్డిపై చర్చలో పాల్గొని మొదటిసారి వనపర్తికి వచ్చిన సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మార్కెట్ చైర్మెన్ రమేష్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్‌లు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోళ్ల వెంకటేష్, జోహార్ నరసింహ,తదితరులు ఉన్నారు.

## లాండ్రి షాప్ బాధితురాలికి ఆర్థిక సాయం

**వనపర్తి రాజీవ్‌చౌక్,మే 02 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణ కేంద్రంలోని రాం నగర్ కాలనీకి చెందిన జ్యోతి లాండ్రి షాప్ నెలక్రితం షాట్ సర్క్యూ ట్‌తో పూర్తిగా దగ్ధమైంది. వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా రూ.50వేల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి బాదితురాలికి అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పుట్టపాకల మహేష్, తదితరులు ఉన్నారు.



## సీఎం కేసీఆర్ సార్.. మా వారి ఉద్యోగాన్ని రెగ్యులరైజ్ చేయండి

**-ఫ్లకార్డుతో నిరసన తెలిపిన జూనియర్ పంచాయతీ కార్యదర్శి ఉద్యోగి భార్య!**

**వెల్దండ, మే2 ప్రభాతవార్త:** పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని చేపట్టిన సమ్మె మంగళవారం 5వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా వెల్దండ మండల పరిధిలోని పోచమ్మ గడ్డతాండకు చెందిన జూనియర్ పంచాయతీకార్యదర్శి సురేందర్‌రెడ్డి పెళ్లిరోజు కావడంతో అతని భార్య రమాదేవి సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపి సీఎం కేసీఆర్ సార్....మా వారి ఉద్యోగాన్ని రెగ్యులరైజ్ చేయం డంటూ ప్లకార్డు పట్టుకొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.



## టీఎస్ యూటీఎఫ్ భవన్‌లో కవి సమ్మేళనం

**కల్వకుర్తి, మే 2 ప్రభాతవార్త:** మే డే వారోత్సవాల సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో కీ॥శే॥ యాదగిరాచార్య స్మారక గ్రంథాలయ కమిటీ మరియు పెన్షనర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కవి సమ్మేళనాన్ని ఎం.యాదగిరాచారి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రిన్సిపాల్ రిటైర్డు సుధాకర్ ఆంజనేయ, ఎపీ మల్లయ్యలు హాజరయ్యారు. మే డే కార్మిక దినోత్సవంపై 14 మంది కవులు, వక్తలు పాల్గొని తమ కవితలు, ఉపన్యాసాలను వినిపించారు. కార్యక్రమంలో అల్వాల లక్ష్మణమూర్తి,రఘు రాములుగౌడ్, శ్రీనయ్యగౌడ్, నారాయణగౌడ్,అబ్దుల్ గఫార్,కోట్లగౌతమ్, జగన్మోహనాచారి, జగన్మోహన్‌రెడ్డి,తిరుపతిరెడ్డి, గుర్రాల లక్ష్మారెడ్డి, రాజేందర్‌రెడ్డి, జగన్, జంగయ్య, ఆంజనేయులు,సీఐటీయూ జిల్లా అధ్యక్షులుఆంజనేయులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

## మహిళా ఆరోగ్యంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి, మే 2 ప్రభాతవార్త :** మహిళల ఆరోగ్యంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, మహిళలు ఆరోగ్యంగా ఉండాలని,మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, వారికి ప్రత్యేకంగా పలు వ్యాధులపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం పాత ఎండిఓ కార్యాలయంలో వైద్యారోగ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కార్యక్రమంపై అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ ప్రతి మంగళవారం మహిళ అధికారులు ఉన్నచోట ఆరోగ్య మహిళా ప్రోగ్రాం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లాలో మూడు, క్యాతూర్, మల్దకల్, మానవపాడు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మహిళా వైద్యాధికారులు ఉన్నందున ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మహిళల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రత్యేకంగా ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేసి ఇందులో ప్రత్యేకంగా ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేక ఓపిని ఏర్పాటు చేసి మహిళలకు సంబంధించి క్యాన్సర్ స్క్రీనింగ్, ఓరల్ కాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, డయాగ్నోస్టిక్, సూక్ష్మపోషక లోపాలు, మూత్రనాళిక,ఇన్ఫెక్షన్స్,పిసిఒడి, ఎస్టిఐ, స్త్రీల శరీర బరువు నిర్వహణ తదితర మహిళల వ్యాధుల నివార ణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నారు. ప్రతివారం కొంత మంది మహిళలు వచ్చేలా ఆశ, ఎఎన్ఎంలు సమీకరించాలని, రిజిస్టర్ ఏర్పాటు చేసి పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక మహిళా ట్రీట్మెంట్ ద్వారా చెక్ చేసుకోవాలని అన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై ఆశాలు,ఎఎన్ఎంలు, ప్రతి ఇంటికి వెళ్లి మహిళలకు పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు.పిసిఒడి,క్యాన్సర్,మూత్రనాల ఇన్ఫెక్షన్లు, రుతుస్రవ సమస్యలు, మెనోపాజ్, సూక్ష్మపోషక లోపాలు మొదలైన 8 రకాల వ్యాధులపై మహిళలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి బుధవారం శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగే సమావేశాలలో మహిళా ఆరోగ్య సమస్యలపై వివరించాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేయాలని అన్నారు. సమావేశంలో డా.సిద్దప్ప, శిశు సంక్షేమ అధికారి ముసాయిదాబేగం, డాక్టర్లు స్రవంతి,స్వరూప,రిజ్వాన,ప్రసూనారాణి,ఆశలు,ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**మిడ్జిల్, మే2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, ఎంపిపి బరిగెల సుదర్శన్, జడ్పీటిసి శశిరేఖ బాలు చేతుల మీదుగా పదిమంది లబ్దిదారులకు చెక్కులను మంగళవారం అందజేశారు.కార్యక్రమంలో డిటి మాధవి,ఆర్ఐ రామాంజనేయులు,ఎంపిటిసిలు యశోద పాండు యాదవ్, మండల రైతు సమన్వయ కమిటి అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్,ప్రతాప్‌రెడ్డి, భద్రయ్య,గోపాల్ ముదిరాజ్ జగన్‌గౌడ్, గోపియాదవ్ పాల్గొన్నారు.

